**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24.09.2018.**

## <u>ఆర్.టి.సి బస్సును అజాగ్రత్తగా నడిపి రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుద్ది మృతికి కారకుడైన డ్రైవర్‌కు సంవత్సరం జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.155/2013 సెక్షన్ 304 (ఎ), 337 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కృష్ణా జిల్లా, మచిలీపట్నం, తాళ్ళపాలెంకు చెందిన మెండే వెంకటేశ్వర రావు(37)పై ది.24.09.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడుకి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దారుడైన ఎర్రగుంట్ల లక్ష్మయ్య స్నేహితుడైన గొల్లపల్లి నాని(32)తో కలసి ఇద్దరు ది.16.03.2013వ తేది పెనమలూరు నుండి గంగూరు వెళ్ళి బోజనం తీసుకొనుటకు ఆటోలో వెళ్ళి, ఆటోను గంగూరు చైతన్య కాలేజ్ సమీపంలో ఎడమవైపున ఆటోను అపి లక్ష్మయ్య మరియు నానిలు ఇద్దరు రోడ్డు దాటి 786 హోటల్‌లో బోజనం కట్టించుకుని తిరిగి రోడ్డు దాటుచూ ఆటోదగ్గరకు వచ్చు సమయంలో పై నిందితుడు ఆర్.టి.సి బస్సును విజయవాడ వైపు నుండి కంకిపాడు వైపు వెళ్ళుతు అతివేగంగా, అజాగ్రత్తగా బస్సును నడిపి రోడ్డు దాటుతున్న గొల్లపల్లి నాని(32)ను గ్రుద్ది మృతికి కారకుడైనాడు.

ఈ క్రమంలో ఎర్రగుంట్ల లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ డి.కె.మోహన్ రెడ్డి గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ప్రమాదానికి కారకుడైన కృష్ణా జిల్లా, మచిలీపట్నం, తాళ్ళపాలెంకు చెందిన మెండే వెంకటేశ్వర రావు(37)ను ది.17.03.2013న అతన్ని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి శ్రీ శ్రీకృష్ణ గారు వాదనలు వినిపించగా, నిందితుడైన కృష్ణా జిల్లా, మచిలీపట్నం, తాళ్ళపాలెంకు చెందిన మెండే వెంకటేశ్వర రావు(37)పై నేరం రుజువు కావడంతో 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి.పద్మ గారు, ది.24.9.18న నిందితుడికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---